

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం,12 అక్టోబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


## అంగరంగ వైభవంగా

# వెంకన్న బ్రహ్మోత్సవాలు







**- నయనానందకరంగా హంస వాహన సేవ**

**- వాడపల్లిలో భక్తజన సందోహం**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత కలియుగ దైవం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజుశనివారం హంసవాహనంపై శ్రీవారుసరస్వతి అలంకారం తో భక్తులకు దర్శనమిచ్చారు.ఇందులో భాగంగా ఉదయం నుండి స్వామివారికి పండితులు ఖండవల్లి రాజేశ్వర ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సంకల్పము, విష్వక్సేనపూజ,పుణ్యాహావచనము, సప్త కళశారాధన, అభిషేకము, ప్రధాన హెూమములు, దిగ్దేవతా ప్రార్థన, మహా పుష్పయాగము, నీరాజన మంత్రపుష్పములు,తీర్థప్రసాదవితరణ, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హెూమములు, సహస్ర దీపాలంకరణ సేవ, దిగ్దేవతా బలిహరణ, విశేషార్చన, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి సరస్వతీ అలంకరణలో హంసవాహన సేవ మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం కావడంతో రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ అధ్యంతం కడురమణీయంగా జరిగింది. అనంతరం స్వామి వారు ఉభయ దేవేరులతో వసంత మండపానికి చేరుకుని పూజలు అందుకు న్నారు. రాత్రి భక్తుల గోవింద నామస్మరణ మధ్యస్వామివారి హంస వాహనసేవ వైభవంగా జరిగింది. స్వామివారు జ్ఞానాన్ని బోధిస్తున్నట్లుగా

- తరువాయి 2లో..

## విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధికి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, కమ్యూనికేషన్ నైపుణ్యాల పెంపుదలకు విజ్ఞాన ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆయన రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్ పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన ఆర్ట్స్, సైన్స్, సోషల్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ,"ఇలాంటి ఎగ్జిబిషన్లు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయి. పుస్తకాలలో చదివిన విషయాలను ప్రాక్టికల్‌గా చూపించ డానికి, తమ ఆలోచనలను రూపకల్పన చేయడానికి విద్యార్థులు ఇవి వేదికగా ఉపయోగించుకోవాలి.

ఒకే ప్రదర్శనలో ఇన్ని విభిన్న అంశాలను చూడడం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది"అని అన్నారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్, సొసైటీకి సంబంధించిన థీమ్ ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణపై రూపొందించిన క్రాఫ్ట్ వర్క్‌లను ఎమ్మెల్యే ఆసక్తిగా పరిశీలించారు. ప్రతి ప్రాజెక్టు వెనుక విద్యార్థుల

- తరువాయి 2లో..

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం..

- రూరల్ నియోజకవర్గంలో రూ.10.07 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఇప్పటి వరకు రెండు కోట్ల 40 లక్షలు అందచేశాం - గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తూర్పుగోదావరిజిల్లా రాజమహేం ద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఇచ్చిన హామీలతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చేదిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు శనివారం రాజమహేంద్రవరంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ, రాష్ట్రానికి విశాఖపట్నంలో గూగుల్‌తో సహా మూడు డేటా సెంటర్లు రానున్నాయని, దీనివల్ల వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పారిశ్రామిక వేత్తలకు అనుకూల వాతావరణం సృష్టించబడుతోందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత

- తరువాయి 2లో..

## గ్రామైక్య సంఘంకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు పట్ల అభినందనలు

- భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు పాసింజర్ సత్యం ఆకాంక్ష

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం మండలం కందుల పాలెం గ్రామైక్య సంఘానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల అభినందనలు వెలు వెత్తుతున్నాయి. ఏపిఎమ్ ఎస్.శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు అవ్వారి మంగాదేవి, విఓఏ ఎం.నాగలక్ష్మి, గ్రామ ఐక్య సంఘం సభ్యులు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు.స్వచ్ఛ ఆంధ్ర అవార్డు గెలుచుకున్న కందుల పాలెం గ్రామ ఐక్య సంఘానికు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఇటీవల అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామ ఐక్య సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపించిన గ్రామ సంఘం అధ్యక్షురాలు



మంగాదేవి, మండల సమైక్య అధ్యక్షురాలు సూర్య కుమారి, సంఘ సభ్యులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోను మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

- తరువాయి 2లో..

# నిత్యావసర వస్తువులపై జిఎస్టీ భారాన్ని తగ్గించిన ఎన్డీఏ ప్రభుత్వం





**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిఎస్టీ 2.0తో పన్ను శ్లాబులను తగ్గించి, నిత్యావసర వస్తువులపై భారాన్ని తగ్గించడం ద్వారా పన్నుల వ్యవస్థను సులభతరం చేయడమే నూతన జిఎస్టీ 2.0 సంస్కరణల ముఖ్య ఉద్దేశ్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం కొండబాబు స్థానిక భానుగుడి సెంటర్ నందు పర్యటించి స్థానిక వ్యాపార వర్గాలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సరళీకృత పన్ను శ్లాబులు 5%, 12%, 18% మరియు 28% ఉన్న పాత పన్ను శ్లాబుల స్థానంలో సామాన్య ప్రజలకు అందుబాటులో నిత్యవసర వస్తువులు అందించుట కొరకు జిఎస్టీ పన్ను విధానంలో నూతన మార్పులు తీసుకురావడం జరిగిందని, ఇప్పుడు ప్రధానంగా రెండు శ్లాబులు ఉన్నాయిని, 5% మెరిట్ రేటు నిత్యావసర వస్తువులకు వర్తిస్తుందని నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గడం లేదా పూర్తిగా రద్దు కావడంతో పేద మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, వైద్య సామాగ్రిపై జిఎస్టీ పూర్తిగా రద్దు చేయబడిందని, బీమా పాలసీలపై మినహాయింపు, ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై గతంలో ఉన్న 18% జిఎస్టీని పూర్తిగా తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, గుమ్మల్ల వెంకటేశ్వరరావు, పిన్నమ్మరెడ్డి బుజ్జి, బొల్లోజు ఉమామహేశ్వరరావు, వీరం రెడ్డి వెంకటలక్ష్మి, అంబటి చిన్న, సుంకర శ్రీను, మూదే రాజు బాబు, కేలంగి ప్రసాద్, పల్లా సురేష్, కలిదిండి సురేష్, నాయుడు, నానావరపు సుబ్రహ్మణ్యం, సాదే సత్తిబాబు, సత్యప్రసాద్, ముత్యాల రాణి, విస్సాంశెట్టి బాబ్జి, పసుపులేటి వెంకటేశ్వర రావు, గోపిశెట్టి భూరయ్య, పినపోతు రాము, మనోహర్ గుప్త, పెనపోతు జీవారత్నం, పాలిక నాని, సంఘాని నాగేశ్వరరావు, మల్లాడి రాజు, పులుపుకూర శ్రీనివాసరావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘంకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు పట్ల అభినందనలు

**మొదటిపేజి తరువాయి**

ముఖ్యంగా పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యపరిరక్షణ,స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమాలపై దృష్టిసారించాలనిసూచించారు.

ఈ కార్యక్ర మంలో కూటమి పార్టీ కందుల పాలెం గ్రామ మహిళ నాయకురాలు వయిట్ల గజలక్ష్మి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

**మొదటిపేజి తరువాయి**

సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు అభయ ప్రదానం చేశారు. స్వామివారిని కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ దంపతులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్వామివారికి చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు, శ్రావణి దంపతులు; అలాగే ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, కనకదుర్గాదేవి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్నదాన సదరంలో సంతర్పణ చేశారు. వచ్చిన భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసిఏర్పాట్లను పర్యవేక్షిం చారు. శనివారం స్వామివారి ఆదాయం రూ. 55 లక్షలు సమకూరింది. నేడు మహా సుదర్శన్ హెూమము, తోమాలసేవ, రాత్రి కోదండరామ అలంకరణతో హనుమద్వాహన సేవ నిర్వహిస్తారు.

## కాకినాడ పోర్టులో కయాకింగ్ కోచింగ్ శిబిరం ప్రారంభం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ఎన్సీసీ గ్రూప్ పరిధిలోని వివిధ యూనిట్లకు చెందిన 70 మంది స్వచ్ఛంద కేడెట్ల కోసం 5 రోజుల కయాకింగ్ కోచింగ్ శిబిరం కాకినాడ పోర్టులో ప్రారంభమైంది. లెఫ్టినెంట్ కమాండర్ అజయ్ యాదవ్ పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని 6ఎ నావల్ యూనిట్ ఎన్సిసి నిర్వహించగా, రిమ్స్ కళాశాల, కాకినాడ ఆతిథ్యం ఇస్తోంది. ఈ శిబిరం కేడెట్లకు కయాకింగ్ నైపుణ్యాలు మరియు నీటిలో భద్రతపై శిక్షణ అందించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోంది. శిబిరంలో కయాకింగ్‌కు సంబంధించిన సిద్ధాంత మరియు ప్రాయోగిక అంశాలను, భద్రతా నియమాలు, పడవ నడిపే పద్ధతులు, ప్రాథమిక నావిగేషన్, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ సాంకేతికతలు మరియు ప్రథమ చికిత్స వంటి అంశాలను బోధించనున్నారు. అలాగే, "యువ ఆపద మిత్ర స్కీమ్ (వైఎంఎస్)"లో స్వచ్ఛందంగా పాల్గొనే కేడెట్లకు విపత్తు నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక శిక్షణ కూడా ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ఎన్సీసీ కేడెట్లలో జలక్రీడలు, సాహస కార్యక్రమాలపై ఆసక్తిని పెంపొందించడం, అలాగే నాయకత్వం, బృందపాటు మరియు సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ శిబిరం అక్టోబర్ 14న ముగుస్తుంది.

## భౌతికదాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు, జైలుకు తరలింపు

**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** శుక్రవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో (తెల్లవారు జామున 3 గంటలకు) ఏడిబి రోడ్డులో రామేశ్వరం పేట సెంటర్ లో ఇద్దరు లారీ డ్రైవర్లపై భౌతికదాటికి గుర్తు తెలియని వ్యక్తి పాల్పడి గాయపరిచినందులకు గండేపల్లి పోలీసులు క్రైం నెం.334/2025 కేసు నమోదు చేయడం జరిగింది. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఈ కేసులో వెంటనే ముద్దాయిని ట్రేస్ చేయాలని జగ్గంపేట సీఐ వైఆర్‌కేకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానిపై పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సిఐ వై.ఆర్.కె., గండేపల్లి ఎస్సై శివ నాగబాబు మరియు సిబ్బందితో ఇద్దరు డ్రైవర్స్ మీద భౌతిక దాటికి పాల్పడి రక్తపు గాయాలు కలుగజేసిన తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరుకు చెందిన ఎన్.రాజు (25) అను వ్యక్తిని అరెస్టు చేసి ఒక మోటార్‌సైకిల్ ను స్వాధీనం చేసుకుని అతనిని పెద్దాపురం కోర్టులో ప్రొడ్యూస్ చేయగా కోర్టు వారు ఈనెల 24వ తేదీ వరకు రిమాండ్ విధించడం జరిగింది. సదరు ముద్దాయిని పెద్దాపురం సబ్ జైలుకు తరలించడం జరిగింది. ఎవరైనా భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ వై.ఆర్.కే. హెచ్చరించారు.

## రైతు బజార్‌లో వినియోగదారులకు ధర్మకాటా ఏర్పాటు



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం రైతుబజార్‌లో కూరగాయల తూకం విషయంలో లబ్దిదారులు మోసపోకుండా ధర్మ కాటా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ తుమ్మల వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ వినియోగదారులు ఈ ధర్మకాటాను ఉపయోగించుకోవచ్చునని అలాగే అవసరమైతే తూకంపై అనుమానం వచ్చిన యెడల ఎస్టేట్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట రైతుబజార్ సిబ్బంది యాళ్ళ శ్రీనివాసు, వినియోగదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధికి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

**మొదటిపేజి తరువాయి**

సృజనాత్మకతను,కృషిని ప్రశంసిస్తూ, "చిన్నారుల ఆలోచనలు ఎంతో వినూత్నంగా ఉన్నాయి. విజ్ఞానం,ఆవిష్కరణలపట్ల మీఆసక్తి భవిష్యత్తులో మీను విజయవంతులుగా తీర్చిదిద్దుతుంది" అని విద్యార్థులకు సందేశమిచ్చారు. విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితంకాకుండా,ప్రాక్టికల్ అవగాహ నను కల్పించాలన్న లక్ష్యంతో ఇటువంటి ప్రదర్శనలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ మోడళ్లను, ప్రాజెక్టులను వివరించే విధానం కూడా ఆయనను ఆకట్టుకుంది. "మీ మాటల్లో నమ్మకం,మీపనిలో చురుకుదనం కనబడు తోంది. ఇది మీ భవిష్యత్తుకు పునాది" అని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించిననిర్వాహకులనుఎమ్మెల్యే ప్రశంసించారు. రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్ పాఠశాలలో విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి మెచ్చుకున్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం..

**మొదటిపేజి తరువాయి**

బస్సుప్రయాణసౌకర్యం కల్పిం చడంతో పాటు ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెంపు చర్యలు చేపట్టామని వివరించారు. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం,పెండింగ్ కేసులు,పెనాల్టీలను రద్దు చేయడం వంటి నిర్ణయాలతో ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి వర్గాలకు అండగానిలుస్తోందన్నారు. పిపిపి విధానంలో ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా విద్యా, వైద్య రంగాల్లో సదుపాయాలు మెరుగుపడతాయనిగోరంట్ల చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల కేటాయింపుతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు ప్రత్యేకంగా ఉన్నాయని, సీఎం రిలీఫ్ ఫండ్ వేరుగా నడుస్తుందని చెప్పారు. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 212 మందికి ?2.40 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించామని వెల్లడించారు. ఉద్యోగ అవకాశాల సృష్టి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, కానిస్టేబుల్ నియామకాలు, డీఎస్సీ నోటిఫికేషన్లు వంటి నిర్ణయాలు దిశానిర్దేశకమని పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గంలో రూ. 9.20 కోట్ల రూపాయల పనులకు నిధులు విడుదలైనట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నగరంలోని వివిధ వార్డులలో సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా లబ్ధిదారులకు రూ. 10,07,619ల చెక్కులను పంపిణీ చేశామన్నారు. అందులో 16వ వార్డుకు చెందిన రాయుడు పద్మావతి రూ. 35,028, కొప్పుల శేష రత్నం రూ. 45,786, షేక్ మున్నీసా రూ. 25,655 రీయింబర్స్‌మెంట్ రూపంలో సహాయం అందజేశామన్నారు. 18వ వార్డులో గుంటి సత్యనారాయణకు రూ. 2,25,000 ఆర్థిక సహాయం, దేవరకొండ రమేష్‌కు రూ. 45,000, పితాని సింహాచలంకు రూ. 35,000 రీయింబర్స్‌మెంట్, అలాగే 19వ వార్డు కల్లెపల్లి యమునాకు రూ. 51,618, 26వ వార్డు కొణిజేటి మాల్యాద్రికి రూ. 1,63,499, 27వ వార్డు పేట దుర్గా గణేష్‌కు రూ. 30,573, పందిరి వెంకట శ్రీదేవికి రూ. 3,25,000 ఆర్థిక సహాయం, 28వ వార్డు షేక్ రజియా సుల్తానాకు రూ. 25,460 రీయింబర్స్‌మెంట్ మొత్తాలను చెక్కుల రూపంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదార కుటుంబాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్య చికిత్సలు మరియు అత్యవసర అవసరాల కోసం లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గంలో సిఎంఆర్ఎఫ్ కింద రూ. 2 కోట్ల 40 లక్షల మేర ఆర్థిక సహాయం, రీయింబర్స్మెంట్ రూపంలో సహాయం చెయ్యడం జరిగిందని తెలిపారు.

ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు విడనాడి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వానికి సహకరించాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, స్థానిక నాయకులు మత్సేటి శివ సత్య ప్రసాద్, పండూరి అప్పారావు, శీలం గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

– అమరవరపు రాము



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని, ఎంతో మంది పేదలకు అండగా నిలుస్తుంది అని గౌరీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము అన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవి పేట గ్రామానికి చెందిన దొంతు రామచంద్రరావు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో ఇట్టి విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి తెలుపగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 50,000రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు బొల్లా పులయ్య, గౌరీదేవి పేట గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉలవల శివకనక రాజు 50,000వేల రూపాయల చెక్కును దొంతు రామచంద్రరావుకు శనివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమరవరపు రాము మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ నా ఆరోగ్య సమస్యను, నా ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నాకు ఆర్థిక సాయం అందినందుకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ముఖ్యంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, స్థానిక టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# అధ్వానంగా జాతీయ రహదారి

– ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

**ఎటపాక, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారులు అధ్వానంగా మారడానికి భారీ వర్షాలు, అధిక లోడుతో వెళ్లే వాహనాలు, సరైన నిర్వహణ లేకపోవడమే వంటివి కారణాలు,దీనివల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా భారీ లోడుతో వెళ్లే ఇసుక లారీల వలన రహదారులు దెబ్బతింటున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల రాజుపేట గ్రామం నుంచి కన్నాయిగూడెం గ్రామం వరకు జాతీయ రహదారిపై భారీ వర్షాలు, అధిక లోడు, భారీ వాహనాల కారణంగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రహదారి వాహన దారులకు చుక్కలు చూపిస్తుంది. భారీ వర్షాలకు నీరు నిలవడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల ప్రయాణాలకు సం కటంగా మారింది. ఈ క్రమంలో వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచి పోవడంతో పోవడంతో తరచూ భారీగా ట్రాఫిక్ జామవుతుంది. ముఖ్యంగా జాతీయ రహదారిపై ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. రహదారి దుస్థితి కారణంగా వాహనదారులు గగ్గులు పెడుతున్న పట్టించుకునే వారే లేరు. ఇసుక లారీలను నియంత్రించకపోవడంతోనే



సమస్య తలెత్తిందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఇదే పరిస్థితి నెలకొంటున్న అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడైనా కూటమి ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని, అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# యువజనోత్సవాలలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



గండేపల్లి,మేజర్‌న్యూస్ : ఈ నెల 9వ తేదీన కాకినాడ పి.ఆర్. కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో ఆదిత్య విద్యారులు ప్రతిభ కనబరిచి వక్తృత్వ పోటీలలో ద్వితీయ స్థానం, కథా రచనలో తృతీయ స్థానం సాధించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వక్తృత్వంలో బహుమతి పొందిన ఎ జి.బి.ఎస్. విద్యార్థి అమరేష్ యాదవ్, వ్యాసరచనలో బహుమతి పొందిన యూనివర్సిటీ విద్యార్థిని దీపిక ను అభినందించారు. విద్యార్థులలో నిబిడీకృతమైన ప్రతిభను ద్విగుణీకృతం చేయుటకు ఇటువంటి యువజనోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులను వివిధ సంస్కృతక విభాగాలలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్న 'అభినయ' ఆదిత్య సాంస్కృతిక విభాగానికి డా. టి.నీలిమ కు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీల్లో రాజవొమ్మంగి విద్యార్థులు ప్రతిభ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో రాజవొమ్మంగి జిల్లాపరిషత్ విద్యార్థుల ప్రతిభ చూపారు. క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు అంజి ఆకొండి కాట్రేనికోన అమలాపురం వారు ఇటీవల చిల్డ్రన్స్ కు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలలో రాజకొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడకు గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డ్ వరించింది. పాఠశాల విద్యార్థులు 60 మంది చిత్రలేఖన పోటీల్లో పాల్గొనగా వారిలో జె.లలితా భాను 10వ తరగతి విద్యార్థిని గ్రేట్ క్రియేటివ్ ఆర్ట్ స్టూడెంట్ అవార్డ్ గెలుపొందగా బి.జీవన్ దుర్గేంద్ర 6వ తరగతి, ఎ.బాల సహశ్రీ 9వ తరగతి విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో శు క్రవారం నాడు అభినందన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.ఆదిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని దశలోనే చదువుతో పాటు సాంస్కృతిక కళలు, ఆటలు మొదలగు వాటిలో ప్రావీణ్యం పొందాలని,రాష్ట్రస్థాయిలో చిత్రలేఖనంలో పాఠశాలకు గుర్తింపు లభించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.శివకృష్ణ, టి.బొజ్జయ్య, మిరియాల కొండబాబు, సత్యబాబు, ఎ.అప్పారావు, హరిచంద్ర ప్రసాద్, స్వామి,సింహాచలం, శాంతిప్రియ, డి.ఆశా ప్రిస్కిల్లా మొదలగు వారు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రికి ఆరోగ్య పరికరాలు దానం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏఎస్ఆర్ జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి స్వచ్ఛంద సేవా సంస్థ సమారిటన్స్ ఫర్ ది నేషన్ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కీలక ఆరోగ్య పరికరాలను అందజేశారు. ఆసుపత్రికి దానం చేసిన పరికరాలో మంచం, మెట్రస్‌లతో కలిపి 18 హాస్పిటల్ బెడ్లు ఉన్నాయి. అలాగే 4 ఆక్సిజన్ సిలిండర్లు, 12 ఛానల్ ఇసిజీ మెషీన్, హ్యాండ్‌హెల్డ్ ఆక్సీమీటర్ ఉన్నాయి. ఈ కార్యక్రమం ఆర్క్ సర్వ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ (ప్రైవేట్) లిమిటెడ్, ఇండియా సంస్థ సి ఎస్ ఆర్ మద్దతుతో మార్క్ సర్ ఆధ్వర్యంలో రూ.2,00,000లు వ్యయంతో 2025-2026 సిఎస్ఆర్ గ్రాంట్ కింద నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పరికరాలు అందజేత కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యప్రకాశ్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాహుల్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సమారిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్‌కుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో భాగంగా ఆర్క్ సర్వ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# అక్టోబర్ 13వ తేదీ సోమవారం యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

- 1100 కాల్ సెంటర్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమాచారం
- 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రభుత్వ పౌర సేవలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అక్టోబర్ 13వ తేదీ సోమవారం యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు కూడి జిల్లా కలెక్టరేట్ కు కాకుండా మీ డివిజన్ మండల కేంద్రంలో, గ్రామ వార్డు సచివాలయాల్లో అర్జీలు అందచేసి సమస్య పరిష్కారం పొందాలని తెలియ చేశారు.

అదే విధంగా ప్రజలు తమ అర్జీలను 1100 టోల్ ఫ్రీ నెంబర్కు లేదా మీకోసం. ఎపి.జివోవి.ఇన్.కు తెలియజేసే అవకాశం ఉందని తెలిపారు. గతంలో అందచేసిన అర్జిల పరిష్కార స్థాయి తెలుసు కునేందుకు 1100నెంబర్ కు ఫోన్ చేసి పరిష్కార స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.

అక్టోబర్ 13వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా ప్రధాన కార్యాలయాల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే పిజిఆర్ఎస్లో జిల్లా, రెవెన్యూ, డివిజన్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయిలో అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి కాకుండ డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ, సచివాలయ కార్యాలయాల్లోనే అర్జీలు అందచేసి తగిన పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# నూతన జిఎస్టి విధానంతో సామాన్య ప్రజలకు ఊరట- ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ :** నూతన జిఎస్టి విధానంతో సామాన్య ప్రజలకు మేలు కలుగుతుందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం పక్కన గల అంబేద్కర్ భవన్ నందు సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్పై ఎగ్జిబిషన్ స్టాల్ను ఆయన ప్రారంభించారు. జిఎస్టి నూతన సంస్కరణల ద్వారా చేకూరే ప్రయోజనాలను ఏ వస్తువుపై ఎంత జిఎస్టి తగ్గిందో, అన్ని వివరాలను ఎగ్జిబిషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, జిఎస్టి శ్లాబ్ తగ్గింపుతో నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జిఎస్టి రేట్లు తగ్గించారని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిఎస్టి తగ్గింపు బ్రోచర్ను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ తాళాబత్తుల సాయి, టిడిపి రామచంద్రపురం పరిశీలకులు కాకినాడ రామారావు, మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, కౌన్సిలర్ యర్రా శ్రీను, మున్సిపల్ మాజీ వైస్ఛైర్మన్ కొరిపూరి రాజు, టిడిపి నాయకులు బేదంపూడి సత్తిబాబు, కొల్లి రాజు, కొల్లి దుర్గాప్రసాద్, అన్నాబత్తుల అంజిబాబు, పాశిల సురేష్, బొడ్డు వెంకటరమణ చౌదరి, గోమాడ వీరబాబు, నాళం సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# రంపచోడవరంలో ఐటిడిఏ ముట్టడికి గిరిజన నిరుద్యోగులు తరలిరండి

- ఆదివాసి ఉద్యోగ సాధన కమిటీ నాయకులు మడి మురళి
- ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ సాధన లక్ష్యం




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఈనెల 13న రంపచోడవరంలో జరుగునున్న ఐటీడీఏ ముట్టడికి గిరిజన నిరుద్యోగులు, ప్రజాప్రతినిధులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని నిరుద్యోగ సంఘం, ఆదివాసి హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ నాయకులు మడి మురళి తెలిపారు. ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఈనెల 13వ తేదీన నిరుద్యోగుల సంఘము ఆధ్వర్యంలో ఛలో రంపచోడవరం ఐటిడిఏకార్యక్రమంకి పిలుపునిచ్చారు. 2025 మెగా డీఎస్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగింది. కావున ఏపీ సీఎం ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ప్రత్యామ్నాయ జీవో ప్రకటించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతోనే 100% ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ అమలు చేసి తక్షణమే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి టీఏసి ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి తక్షణమే ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని లేకుంటే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించే వరకు శాంతియుత ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. తక్షణమే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులుతోనే భర్తీ చేయాలని, అలాగే 1/59,1/70 చట్టాలను, అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం, 2013 పోలవరం భూసేకరణ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఈ నెల 13వ తేదీన ఛలో రంపచోడవరం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీ సంఘం & ఆదివాసీ హక్కులు, ఉద్యోగాల సాధన కమిటీ పిలుపు నిచ్చింది. ఈకార్యక్రమానికి ఆదివాసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పేసా కమిటీ, ఆదివాసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసీ పెద్దలు,యువతి యువకులు, విద్యార్థులు, ప్రజలందరూ ప్రతి ఒక్కరు కూడా తరలి వచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోతుబంది రాజ్ కుమార్, బి.రత్నాకర్, జి.ప్రసాద్, శ్రీను, ఎస్.ప్రసాద్, పద్మ, శశి, చిన్నరెడ్డి, రత్నం, సూర్య, వేణి, స్వప్న, విజయ, మల్లేశ్వరి, టి.ప్రసాద్, కిరణ్, నూకరాజు, కాశీ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## 'చెకుముకి' సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ



**రంపచోడవరం,మేజర్న్యూస్ :** 'చెకుముకి' సైన్స్ సంబరాలు పోస్టర్ను మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ శ్రీనివాస్ ఆవిష్కరణ చేసారు. జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ను మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ శ్రీనివాస్తో పాటు పలువురు ఉపాధ్యాయులు రంపచోడవరం ప్రభుత్వ గవర్నమెంట్ హైస్కూల్ లో జరుగుతున్న టిఏఆర్ఎల్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు విశ్వరాజ్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయవల సిందిగా కోరారు. అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో జరగనున్న చెకుముకి సైన్సు సంబరాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఆయన గుర్తు చేసారు. చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మారేడుమిల్లి మండల విద్యాశాఖ అధికారి 1, అల్లూరి సీతారామరాజు జిల్లా జన విజ్ఞాన వేదిక రంపచోడవరం 2 జిల్లా గౌరవ అధ్యక్షులు గడిపే విశ్వరాజ్, రంపచోడవరం యుటిఎఫ్ మండల అధ్యక్షులు సనాతన బాబు, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ డి.అనిల్, యుటిఎఫ్ నాయకులు పొడియం పండుదొర, మండలం పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాణాసంచా కార్మికులకు ప్రమాద బీమా తప్పనిసరి



**పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ :** బాణాసంచా కార్మికులకు ప్రమాద భీమా తప్పనిసరి అని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, ఎస్సై వి.మౌనిక, ఫైర్ అధికారి ఎం.శ్రీహరి జగన్నాధ్ల ఆధ్వర్యంలో తహశీల్దార్ వెంకటలక్ష్మీ పర్యవేక్షణలో పట్టణ, మండల పరిధిలోని బాణాసంచా తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో లైసెన్స్ రెన్యువల్ పిపిఇ కిట్లు, స్టాక్ బుక్ వివరాలు, షెడ్కి షెడ్కి మధ్య దూరం, షెడ్ నాణ్యత, కార్మికుల ఇన్సూరెన్స్ వంటివాటితో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను వారు పరిశీలించి, తయారీదారులకు పలు సూచనలతో పాటు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని జి.రాగంపేట, పట్టణంలోని తయారీ కేంద్రాలను, స్టాక్ గొడౌన్ను వారు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో వారి వెంట వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బాణాసంచా కార్మికులకు ప్రమాద బీమా తప్పనిసరి - తహసిల్దార్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బాణాసంచా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు బీమా తప్పనిసరిగా చేయించాలని తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సామర్లకోట పట్టణం, మండలంలో వేట్లపాలెం, మేడపాడు,పెద్దబ్రహ్మదేవం బాణాసంచా తయారీ పరిశ్రమలను రెవెన్యూ, ఫైర్, పోలీసు డిపార్టెంట్లు తనిఖీలు నిర్వహించారు. తాహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమంలో పనిచేసే కార్మికులకు భీమాను తప్పనిసరిగా చెల్లించాలని అన్నారు.

నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్, రెవెన్యూ మరియు ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం - 2025



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** శనివారం రాజమండ్రి లాలాచెరువు లోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ప్రాంగణంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఏ.వై. శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం వారి హక్కులను కాపాడటానికి ప్రభుత్వం అనేక మార్గదర్శకాలు రూపొందించిందన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారానికి ఆర్డీవో స్థాయి అధికారులతో ప్రత్యేక ట్రైబ్యునల్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల సమస్యల పరిష్కారానికి మా శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం మనకు తరం తరం మధ్య అనుబంధాన్ని గుర్తు చేసే రోజు అన్నారు. వృద్ధులు మన సమాజానికి జ్ఞానానికి ప్రతీకలు, అనుభవానికి నిలయాలు అన్నారు. వారు చూపిన మార్గమే ఈరోజు మన అభివృద్ధికి ఆధారం అని, వారి సేవలను గౌరవించడం, వారికి ఆప్యాయత చూపడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అన్నారు. వృద్ధుల సంక్షేమం అంటే కుటుంబ, సమాజ, ప్రభుత్వ బాధ్యతల సమన్వయం వృద్ధుల ఆశీర్వాదం ఉన్న చోట సద్భావన, సుస్థిర అభివృద్ధి సహజంగానే సాకారం అవుతాయి." అన్నారు. ఈసందర్భంగా విభిన్న రంగాల్లో విశేష సేవలు అందించిన వయోవృద్ధులకు 'బెస్ట్ సీనియర్ సిటిజన్ అవార్డులు'ను శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. కె.వి. చలపతిరావు – విశ్రాంత డిప్యూటీ జనరల్ మేనేజర్, టెలికం; కొల్లి భాగ్యలక్ష్మి – ఆలంబన సమస్త నిర్వాహకురాలు; మేడపాటి ధర్మారెడ్డి – సి.పి. రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్; చల్లా రాజేశ్వరి – విశ్రాంత రైల్వే ఉద్యోగిని; బొప్పన నాగేశ్వరరావు – స్వర్ణాంధ్ర ఉపాధ్యక్షులు; నయనాల కృష్ణారావు – పూలే సామాజిక చైతన్య వేదిక నిర్వాహకులు అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్తమ వృద్ధాశ్రమ నిర్వహణ విభాగంలో స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంకు అవార్డు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బి.సత్యనారాయణ రాజు, స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ వి. రాజు, సీనియర్ సిటిజన్స్ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గంపేటకు చేరుకున్న సత్యదేవుని కార్తీక మాస మహెూత్సవాల ప్రచార రథం



**జగ్గంపేట, మేజర్ న్యూస్:** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్తీక మహెూత్సవాలు –2025 ప్రచార రథం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతా ప్రచారం చేసుకుంటూ జగ్గంపేట చేరుకుంది. ఈ రథానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, అన్నవరం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘన స్వాగతం పలికి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అన్నవరం సత్యదేవుడి కార్తీక మాస మహెూత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సాగుతాయని అక్టోబర్ 17వ తేదీ మహా నక్షత్రం శుక్రవారం నుండి నవంబర్ 13వ తేదీ వరకు సత్య దీక్ష మాల ధారణ ఆచరించవచ్చని అన్నారు. నవంబర్ రెండవ తేదీ కార్తీక శుద్ధ ద్వాదశి రోజున రాత్రి 7 గంటల నుండి చెప్పవచ్చు శ్రీ స్వామి, అమ్మవార్లకు పంప సరోవరంలో నౌకా విహారయాత్ర నిర్వహించడం జరుగుతుందని, నవంబర్ 5వ తేదీ బుధవారం గిరి ప్రదక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాలలో భక్తజనం అందరూ పాల్గొని అన్నవరం సత్యదేవుడు కృపకు పాత్రులవుతారని కొండబాబు తెలియజేశారు.

# అంతర్జాతీయ బాలిక దినోత్సవం - 2025

**- బాలిక బలమే సమాజ బలం**

**- ప్రతీ బాలికకు హక్కులు, ఆరోగ్యం, భవిష్యత్తు**

**- డిఎమ్‌హెచ్‌వో డా.కే.వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం పట్టణంలోని ఎస్.టి. పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హైస్కూల్, ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి, బాలికల సాధికారత, హక్కులు మరియు ఆరోగ్యంపై విలువైన సూచనలు చేశారు. 'బాలిక ఒక కుటుంబానికి వెలుగు, ఒక తరం అభివృద్ధికి పునాది అన్నారు. బాలికలకి సమాజంలో సమాన అవకాశాలు కల్పించకపోవడం వలన సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు అని పేర్కొన్నారు. ప్రతి బాలికకు సమయానికి టీకాలు, పోషకాహారం, రక్తహీనత నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. మానసిక ఆరోగ్యపైన కూడా సమాన దృష్టి అవసరం' అని తెలిపారు. బాలికల హక్కుల పరిరక్షణకు వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖలు కలసి విస్తృత స్థాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 'బాలిక బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది – సమాజం అభివృద్ధి చెందుతుంది' అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సత్యకుమార్ నల్లూరి, కంబాలపేట వైద్యాధికారి డా. ఎం. అనూహ్య, హాస్టల్ వార్డెన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. షమ్మీ కుమార్, సుధీర్, సి.సి. రాజు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయ కళాశాల స్నాతకోత్సవం





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్థానిక పిడింగొయ్యి గ్రామం నందు గల జి.ఎస్.కె.ఎం న్యాయ కళాశాల 41 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అదే కాలేజీ నందు న్యాయవాద కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించే స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ప్రముఖ సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు, కాలేజీ డైరెక్టర్ శరత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ విఎంఎస్ కంపెనీలో ఉద్యోగావకాశం

**- అక్టోబర్ 14న జాబ్ మేళా - కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** "వికాస" ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ, మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రసిద్ధ విఎంఎస్ (వాయుపుత్ర మానేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీలో ప్రాసెస్ ఎక్సిక్యూటివ్ పోసిషన్‌కి కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ జాబ్ మేళా రాజమహేంద్రవరం కలెక్టరేట్ 'వికాస కార్యాలయం' (బొమ్మూరు, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియచేశారు.

గత వారం వాయుపుత్ర మానేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో కలెక్టర్ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని తూర్పు గోదావరి జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2020–2025 మధ్య డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులని, ఎంపికైన వారికి నెలకు రూ.23,000లు వరకు వేతనం ఉంటుందన్నారు. తప్పనిసరిగా విద్యా అర్హతలు, ఇతర ధ్రువపత్రాలతో అసలు సర్టిఫికెట్లు మరియు జెరాక్స్ కాపీలు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 7660823903 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.లచ్చారావు కోరారు. మరిన్ని వివరాలు వెబ్‌సైట్ వికాసజాబ్స్.కామ్ ద్వారా తెలుసుకోవచ్చు అని తెలియచేశారు. గత వారం ఆర్ఎమ్‌సి కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో విఎంఎస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా పాస్టర్ల దినోత్సవం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ పాస్టర్స్ డే పురస్కరించుకుని సామర్లకోట ఆంధ్ర జూబ్లి బాప్టిస్ట్ సంఘ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ సంఘం నందు ఫీల్డ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వరల్డ్ పాస్టర్స్ డే పురస్కరించుకుని ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ సంఘ కార్యవర్గం పాస్టర్ రెవ. బీ.వీ. రాజు, సంఘ అధ్యక్ష, కార్యద ర్శులు బిఎస్ వందనం, టీ.సూర్యారావు, ఐ.ఈ జీవన్ కుమార్, పిట్టా సత్యనారాయణలు ఫీల్డ్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన సుమారు 23 మంది పాస్టర్లకు దుస్సాలువ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వీ.జాన్ ఎం. ఏ జేమ్స్, ఆర్.లాజర్స్, ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో అప్పారావు సేవలు మరవలేనివి

**- ప్రతీ ఏడాది విద్యార్థులకు నగదు, గ్రామీణ విలేకరులకు పురస్కారాలు ప్రధానం**

**- ఘనంగా సీనియర్ జర్నలిస్టు అప్పారావు సంస్మరణ సభ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జర్నలిజంలో సీనియర్ జర్నలిస్టు అడపా అప్పారావు సేవలు ఎనలేనివి, సుమారు 40 ఏళ్లకు పైగా పాత్రికేయ వృత్తిలో రాణించి ఎంతోమంది జర్నలిస్టులకు స్పూర్తిదాయకంగా జర్నలిజం వృత్తికి ఆయువుపట్టుగా తన జీవితకాలం జర్నలిజంలో చేసిన సేవలు మరువలేనివి ఆయన సేవలు ఇటు రాజకీయ, అధికారుల, పాత్రికేయుల మనసులలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న అటువంటి సీనియర్ జర్నలిస్టు అడపా అప్పారావు మృతి చెందడం అత్యంత బాధాకరమని పలువురు జర్నలిస్టులు, ఆయా సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. దివంగత అప్పారావు భౌతికంగా లేకపోయినా ఆయన పేరుతో కాకినాడ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు ఉత్తమ పాత్రికేయులను ఎంపిక చేసి వారికి పురస్కారాలు అందజేస్తామని అక్కడికి హాజరైన జర్నలిస్టు సంఘాల నేతలు వెల్లడించారు. శనివారం కాకినాడ ఆర్అండ్బి అతిథి గృహంలో సీనియర్ జర్నలిస్టు అడపా అప్పారావు సంస్మరణ సభ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే), ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అప్పారావు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో అప్పారావుతో తనకున్న అనుభవాలను పలువురు పాత్రికేయులు గుర్తు చేసుకున్నారు. ముందుగా అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సభను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఈ సభలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు డి.అంజిబాబు మాట్లాడుతూ అప్పారావు తనకు సుదీర్ఘకాలం పరిచయం ఉన్నారని అతనితో ఉన్న అనుబంధాన్ని సభికులతో పంచుకున్నారు. భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన స్మరించుకునే విధంగా ఆయన జయంతి నాటికి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణతులైన విద్యార్థులకు నగదు, గ్రామీణ జర్నలిస్టులను ప్రోత్సహించేందుకు అప్పారావు పేరిట ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపిక చేసి పురస్కారాన్ని అందిస్తామని చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ అసోసియేషన్తో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అంజిబాబు వెల్లడించారు. జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో అప్పారావు ఎంతోమందిని శిష్యులుగా తయారుచేసి వారికి ఉన్నత విలువలు నేర్పించారని సభ దృష్టికి అంజిబాబు తీసుకొచ్చారు.ఈ సంస్మరణ సభలో సీనియర్ జర్నలిస్టులు కేవీ స్వాతి ప్రసాద్, ఎండికె దుర్రాని, ఎస్.శివన్నారాయణ రెడ్డి, బొడ్డు వెంకటరమణ, వాడ్రేవు శ్రీనివాస్, డిహెచ్వి సాంబశివరావు, ఎల్.శ్రీనివాస్, ఎం.వి. శివరామకృష్ణలతో పాటుగా కాకినాడ నగరంతో పాటు జగ్గంపేట, పెద్దాపురం, రాజమహేంద్రవరంలకు చెందిన జర్నలిస్టులు హాజరై దివంగత అప్పారావుతో అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.

# ఉద్యోగ మేళాలో 18 మంది ఎంపిక



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేష కృషి చేస్తున్నారు. వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని శనివారం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఉద్యోగ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో 18 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హొసూర్లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు సునీల్, జయంత్ తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 18 మంది మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల వైద్యానికి బేక్రులు

**- కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్లే దుస్థితి..**

**- వైద్యం చేయలేమని ఆస్పత్రుల ఎదుట బోర్డులు..**

**- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జమ్మలమడక నాగమణి..**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వైద్యం చేయలేమని ఆస్పత్రుల ఎదుట బోర్డులు పెట్టే దుస్థితి కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో ఏర్పడిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మల మడక నాగమణి ఆవేదన వ్యక్తం చేసారు.. పేదల ఆరోగ్యం పట్ల శాపంలా మారిన కూటమి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఆరోగ్యశ్రీ నిధులను ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేద మధ్య తరగతి ప్రజలు కార్పోరేట్, ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స చేయించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న నెట్వర్క్ ఆస్పత్రుల ఎదుట వైద్యం చేయలేమని బోర్డులు ఏర్పాటు చేయడం చూస్తే చంద్రబాబు ప్రభుత్వం దివాళాకోరుతనం స్పష్టం అవుతుందని నాగమణి అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను బీమా విధానంలో అమలు చేస్తామని కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా చర్యలకు ఉపక్రమించడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు వందలకు పైగా ఆస్పత్రుల్లో ఇప్పటికే ఉచిత వైద్య సేవలకు అంతరాయం ఏర్పడిందని అందుకు కారణం మూడు వేల కోట్ల రూపాయిలకు పైగా ప్రభుత్వం బకాయిలు పెట్టడేమన్నారు. 2014-19 మధ్య ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యం చేసిన చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయేనాటికి రూ.700 కోట్లు బకాయి పెట్టిన విషయం గుర్తు చేసారు నాగమణి. 2024 అధికారం చేపట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు అమలు చేసి పేదల ఆరోగ్యం పట్ల తనుకున్న చిత్తశుద్ధిని రుజువు చేసుకున్నారని తెలిపారు. రూ.5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న పత్రీ కుటుంబానికి 25 లక్షల రూపాయిల ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకుని వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారన్నారు. అటువంటి పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేయడం దురదృష్టకరం అన్నారు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత

**- మెరుగైన సమాజం కోసం బాధ్యతగా ఉందాం**

**- శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్,వైస్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**




**ఎటపాక, మేజర్ న్యూస్ :** బాలికల సంరక్షణ అందరి బాధ్యతని, సమాజంలో బాలికలపై జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కల్పించాలని శ్రీ ఆదిత్య పాఠశాల డైరెక్టర్ వెంకట్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో శ్రీ ఆదిత్య పాఠశాలలో శనివారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇటీవల పరిస్థితులపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్పై విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని వివరిస్తూ అన్ని శాఖల పేర్లతో ప్లకార్డులు తయారు చేసి వాటిని చదువుతూ నినదించారు. ఆ స్థాయిలో ఎదగాలని ఉన్నత విద్య అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికా, శ్రీనివాస్, అప్పాజీ, జ్యోతి, జ్యోత్స్న, నాగేంద్రమ్మ, వరలక్ష్మి, నమ్రత, రమాదేవి, శివాదేవి, శ్రీను, ఇమాన్సి, వెంకట లక్ష్మి, జయంతి, వాసవి, శివాని తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య విశ్వవిద్యాలయం లియో క్లబ్ ఆధ్వర్యంలో "వ్యక్తిత్వ వికాసం మరియు మానసిక ఆరోగ్యం" అనే అంశంపై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.చాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసిద్ధ మానసిక వైద్య నిపుణురాలు డా. ఎన్.మహాలక్ష్మి కుమార్ విచ్చేసి, విద్యార్థులతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, ఆత్మపరిశీలన మరియు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఆమె ప్రసంగం విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలను ప్రేరేపించింది.ఈ సందర్భంగా డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, డా. డి.కిశోర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక స్థితి మరియు వ్యక్తిగత అభివృద్ధి పట్ల మరింత చైతన్యంగా ఉండాలని సూచించారు. అలాగే ఎస్. సోహెల్ , కన్వీనర్ ఆఫ్ స్టూడెంట్ కౌన్సిలింగ్, విద్యార్థుల మానసిక శ్రేయస్సుకు విశ్వవిద్యాలయం అందిస్తున్న సదుపాయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ కోఆర్డినేటర్, ఎన్.నరేష్, అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,65,610/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.1, 08,476/-లు, కేశఖండన ద్వారా రూ.5,640/-, తులాభారం ద్వారా రూ.600/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.22,360/- మొత్తం రూ.3,02,691/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామి వారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' పై మూడు రోజుల శిక్షణా శిబిరం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, కాకినాడ (జీచీుఖఖ)లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కాకినాడలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ)" పై మూడు రోజుల శిక్షణా శిబిరం అక్టోబర్ 11వ తేదీ 2025 న ప్రారంభమైంది. ఈ శిబిరం అక్టోబర్ 13, 2025 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఈసీఈ అసోసియేషన్‌తో సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి డా.బి.లీలాకుమారి గారు, విభాగాధిపతి (హెచ్‌వోడీ, ఈసీఈ) కన్వీనర్‌గా, డా.పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఈసీఈ) కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. సాదు సాయి సాందీప్ మరియు ఆయన బృందం, విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి రిసోర్స్ పర్సన్స్‌గా పాల్గొని ఐవోటీ యొక్క ప్రాథమిక సూత్రాలు, అనువర్తనాలు మరియు ప్రాజెక్టులపై శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి.వి.ఎస్.ఆర్. దీక్షితులు, వైస్ ప్రిన్సిపల్ (అకాడెమిక్స్) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కాకినాడ హాజరై శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపల్ డా. జి.వి.ఎస్.ఆర్. దీక్షితులు మాట్లాడుతూ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీ భవిష్యత్తులో ప్రతి రంగంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు ఈ శిబిరం ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 80 మంది విద్యార్థులు 20 జట్లుగా (టీమ్స్) పాల్గొన్నారు. వారికి ప్రత్యక్ష (హ్యాండ్స్-ఆన్) శిక్షణ ఇవ్వబడనుంది. విద్యార్థులు స్వయంగా ఐఓటీ ఆధారిత ప్రాజెక్టులు మరియు ప్రోటోటైపులు రూపొందిస్తూ ప్రాయోగిక అనుభవం పొందనున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు, పరిశోధకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమై, మూడు రోజుల పాటు ఐవోటీ పై వివిధ సెషన్లు, ప్రాక్టికల్ డెమోన్‌స్ట్రేషన్లు నిర్వహించబడనున్నాయి.

# జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపనకు సర్వం సిద్ధం

**- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహోత్సవం అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. శనివారం సాయంత్రం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని, జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయికట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని, అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు.

# ఉప్పలపాడులో సిఆర్పిఎఫ్ గంగాస్వామి విగ్రహావిష్కరణ





గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో మేడిబోయిన నూకరాజు అనంతలక్ష్మి కుమారుడు మేడిబోయిన గంగాస్వామి విగ్రహావిష్కరణ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 42 బెటాలియన్ కమాండెంట్ ధర్మ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ 219 బెటాలియన్‌కి చెందిన మేడిబోయిన గంగాస్వామి 2016 జనవరి 14వ తేదీన స్వర్గస్తులయ్యారన్నారు. గంగాస్వామి తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, గ్రామ మిత్ర బృందం సహకారంతో ఉప్పలపాడు గ్రామపంచాయతీ వద్ద స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ విగ్రహావిష్కరణకు సహాయ సహకారాలు అందించిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మరియు జనసేన నాయకులు సత్తి సోమరాజు, గంగస్వామి సిఆర్పిఎఫ్ సహచరులతో వారు బెటాలియన్‌కి చెందిన కమాండెంట్ చేతుల మీదగా విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. గంగాస్వామి జయంతి సందర్భంగా తల్లిదండ్రులు అతను విద్యనభ్యసించిన పాఠశాలకు మెరిట్ విద్యార్థుల ప్రోత్సాహం నిమిత్తం 10 వేల రూపాయల నగదు ను సొసైటీ బ్యాంకులో డిపాజిట్ చేసి, చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ దీపక్ కుమార్, డాక్టర్ నితిన్ ఝూల్డి, సబ్ ఇన్స్పెక్టర్ సి.వెంకన్న, 224 బెటాలియన్ నరం శివ గణేష్, రైల్వే, సివిల్ పోలీసులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి ప్రభాకర్, బొమ్మన రాజేశ్వరరావు బృందం, సిఆర్పిఎఫ్ బృందం, బిజెపి గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు తోరాటి వెంకన్న, రిటైర్డ్ ఎస్సై తమటం నాగేశ్వరరావు, సిరిదెళ్ల వీరన్న, సత్తి కృష్ణమూర్తి, కంటిపూడి సత్యనారాయణ, చావ సూరిబాబు, చావ నరసింహమూర్తి, సాదే నరేంద్ర, నూక తట్టు వెంకటరమణ, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, చైల్డ్‌హుడ్ ఫ్రెండ్స్, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# శోభయమానం.. వారాహి అమ్మవారి అభిషేకం



పెదపూడి, మేజర్ న్యూస్ : మండలంలోని, గొల్లల మామిడాడ గ్రామంలో మణికంఠ స్వామి ఆలయములో కొలువై ఉన్న శ్రీ వారాహి అమ్మ వారికి శనివారం మహా పంచామృత అభిషేకం వేడుకగా జరిగింది. వారాహి అమ్మవారు వరాహమూర్తి స్త్రీ రూపం. సప్త మాతృకలలో ఒకరు. లలితా దేవికి సైన్యాధిపతిగా వారాహి దేవిని వర్ణిస్తారు. వారాహి అమ్మవారిని పూజించడం వల్ల చెడు దృష్టి నుండి రక్షణ కలుగుతుందని, శత్రుభయం పోతుందని, కుటుంబంలో శాంతి, ధైర్యం, కీర్తి ప్రతిష్టలు, అష్టైశ్వర్యములు కలుగుతాయని భక్తులకు ప్రగాఢ నమ్మకం. అంతటి మహిమాన్వితమైన వారాహి అమ్మవారికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇప్పటివరకు ప్రాణ ప్రతిష్ట కలిగిన దేవాలయం లేదు. కొద్దిరోజుల క్రితమే మండలంలోని, గొల్లలమామిడాడ గ్రామంలో మణికంఠ స్వామి ఆలయ ప్రాంగణంలో వారాహి అమ్మవారి ఆలయమును నిర్మించి, ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. శనివారం పంచమి తిది పురస్కరించుకొని అమ్మవారికి మహా పంచామృత అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలధారణ వేసుకున్న స్వాములు, గొల్లల మామిడాడ పరిసర గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారి మహా పంచామృత అభిషేకం తిలకించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సత్తి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ వారాహి అమ్మవారు శక్తి స్వరూపిణి అని అమ్మవారి కోరిక మేరకే అమ్మ ఆజ్ఞతోనే మణికంఠస్వామి ఆలయంలో అమ్మవారికి ఆలయ నిర్మాణం గావించి వేద పండితుల పర్యవేక్షణలో ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందని అన్నారు. అమ్మవారిని దర్శించడం వల్ల సకల సౌఖ్యంలో కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి.ఆర్.కే. రెడ్డి (గురు స్వామి), సబ్బెళ్ళ మోహన్ రెడ్డి, ద్వారంపూడి యువరాజారెడ్డి, చిన్న గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ క్రికెట్ ట్రోఫీ విజయవంతం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎస్పీ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ - 2025 విజయవంతంగా ముగిసింది. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆధ్వర్యంలో "ఎస్పీ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ - 2025" నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్ గత వారం రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగింది. కాకినాడ సబ్ డివిజన్ టీం, పెద్దాపురం సబ్ డివిజన్ టీం,ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) టీం, హోమ్ గార్డ్స్ టీం ఈ పోటీల్లో పాల్గొన్నాయి. లీగ్ మ్యాచ్‌లలో ప్రదర్శన ఆధారంగా కాకినాడ సబ్ డివిజన్ టీం మరియు ఏఆర్ టీం ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఫైనల్ మ్యాచ్ కాకినాడ ఆర్ఎంసీ గ్రౌండ్‌లో ఉత్కంఠభరితంగా జరిగింది. అద్భుత ప్రదర్శనతో ఏఆర్ టీం విజేతగా నిలవగా, కాకినాడ సబ్ డివిజన్ క్రికెట్ టీం రన్నరప్‌గా నిలిచింది. మ్యాచ్ అనంతరం జరిగిన పురస్కార ప్రదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ విజేతలకు ట్రోఫీ, మెమెంటోలు, మరియు మెడల్స్ అందజేశారు. రన్నరప్ జట్టుకు కూడా మెడల్స్ మరియు అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ శారీరక దృఢత్వం కలిగి ఉండటం అత్యవసరం అని, క్రమం తప్పకుండా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అలాగే టీమ్ స్పిరిట్, సమన్వయం మరియు మానసిక ప్రశాంతత పెంపొందించుకోవాలని సూచించారు. ఫిట్ ఇండియా స్ఫూర్తిని ప్రతిబింబించేలా భవిష్యత్తులో మరిన్ని క్రీడా మరియు ఆరోగ్య ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ యస్.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎఆర్ డీఎస్పీ వి.శ్రీహరి రావు, పెద్దాపురం సబ్ డివిజన్ అధికారి డి.శ్రీహరిరాజు, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావు, ఎఆర్ ఆర్ఐ మూర్తి, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోమ్ గార్డ్స్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పెరవలిలో విష్ణు డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్





– ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్,
విష్ణు దంత వైద్య కళాశాల సిబ్బంది

పెరవలి, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మధ్యతరగతి వారికి చౌకగా నాణ్యమైన దంత వైద్యాన్ని అందించేందుకు విష్ణు దంత వైద్య కళాశాల భీమవరం వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో అత్యాధునిక వసతులతో నైపుణ్యవంతమైన సిబ్బందితో కూడిన దంత వైద్యశాలలు ప్రారంభిస్తున్న సంస్థ యాజమాన్యాన్ని ప్రతి ఒక్కరు అభినందించాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అక్టోబర్ 11వ తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో గల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పెరవలి గ్రామంలో కొత్తపల్లి వెళ్లే రహదారిలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఎదురుగా పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు కుమార్తె దుర్గాభారతి కి చెందిన భవనంలో అత్యాధునిక వసతులతో నెలకొల్పిన దంత వైద్యశాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ చేతుల మీదగా డెంటల్ చైర్ ఎక్విప్మెంట్, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, ఆగర్తి స్వరూపారాణి చేతుల మీదగా మరొక డెంటల్ చైర్, ఖండవల్లి సర్పంచ్ పులిదింటి నాగరాజు, కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు చేతుల మీదగా కానూరు



పిఏసిఎస్ చైర్పర్సన్ వాకలపూడి వీర్రాజు చేతుల మీదగా ల్యాబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విష్ణు దంత వైద్య కళాశాలకు చెందిన వైద్య సిబ్బంది డాక్టర్ స్రవంతి, డాక్టర్ వినయ్, డాక్టర్ ఆర్.వి.రాజు, డాక్టర్ కార్తీక్ వర్మ, డాక్టర్ రమేష్, డాక్టర్ చైతన్య, రవికుమార్, రాఘవ రాజు, అశోక్ మరియు పెరవలి మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీల చైర్పర్సన్లు, నాయకులు పెరవలి మండలం లయన్స్ క్లబ్ సభ్యులు పెరవలి ఆర్యవైశ్య సేవా సంఘం ప్రతినిధులు, షేక్ మీరావలి నేతృత్వంలో మైనార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద అర్చకుడిని ఆదుకోండి

– కాకినాడ న్యూరో స్టార్‌లో వైద్యం



కాజులూరు, మేజర్ న్యూస్ : వైద్యం ఖర్చులకు ఆర్థిక స్థోమత లేని అర్చకుడికి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి భగవంతుని సన్నిధిలోనే ఉండే ఆ అర్చకుడి ప్రాణాలను కాపాడడంలో అండగా నిలబడండని...ఆ పేద అర్చక కుటుంబం వినతిస్తోంది.కాకినాడ జిల్లా యానాం తాలూకా కోలంక గ్రామంలో నివాసం ఉంటూ దేవస్థానం అర్చకునిగా సేవ చేసుకుంటున్న వింజరపు సత్తిబాబు కు 20/09/2025 రాత్రి 8.00 గం.ల సమయం నందు యాక్సిడెంట్ వల్ల తలకు దెబ్బ తగలటం వలన ఆయనను కాకినాడ న్యూరో స్టార్ హాస్పిటల్ నందు చేర్చడం జరిగింది. వైద్యం జరుగుతోంది. వైద్యం నిమిత్తం సుమారుగా 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా వేశారు. కానీ 20 రోజుల్లోనే ఏడున్నర లక్షల వరకు ఖర్చయింది. గ్రామపెద్దలు స్పందించి కొంత సహాయం చేసారు. అప్పటినుంచి ఐసీయూలోనే ఉంచి వైద్యం అందిస్తున్నారు. అంత భారం వైద్యం ఖర్చులు మోయలేని ఆ అర్చకునికి దాతలు సహృదయంతో అందరూ సహాయ సహకారాలు అందించగలరని కుమార్తె వింజరపు ప్రసన్న అక్షయ కోరారు. కావున దాతలు 7075335536 ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం చేసి వైద్య ఖర్చులకు ఆదుకోవాలని మనవి చేసారు. దయగల దాతలు సహాయం అందించగలరని మనవి.

## ఎన్నికల కమిషన్ అక్రమాలపై సంతకాల సేకరణ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలంలోని జగ్గంపేట టౌన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ ఆధ్వర్యంలో సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ ఎం.ఎం. పల్లంరాజు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ చేసిన అక్రమ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడిదని పేర్కొన్నారు. తరువాత, డాక్టర్ పల్లంరాజు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ నుండి కాకినాడ రోడ్డు మీదుగా సాగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజా మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా విభాగ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



అధికారులు సంయుక్తంగా తనిఖీలు

కొత్తపేట, మేజర్ న్యూస్ : బాణసంచా నిర్వాహకులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలోని బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాలను శనివారం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిణి టి.నాగలక్ష్మి, ఎస్సై జి.సురేంద్ర, తహశీల్దార్ డి.రాంబాబు, అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్‌లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. షాప్ లైసెన్సులు పరిశీలించి, వర్కర్స్‌కి ఇన్సూరెన్స్ సదుపాయం ఉండాలని సూచించారు. అగ్నిమాపక పరికరాలను పనితీరును పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నియమనిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పేదలకు అందే వైద్యంపై... కూటమి ప్రభుత్వం కుట్ర



– మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ
– పోస్టర్ ఆవిష్కరించిన వంగా గీత విశ్వనాథ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : పేదలకు అందే వైద్యంపై కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 17ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించడం అనాలోచిత చర్య అని మాజీ ఎంపీ, పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగాగీత విశ్వనాథ్ అన్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు పిఠాపురం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకువ్యతిరేకంగాకోటిసంతకాల సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి పేదలకు అందని ద్రాక్షగా మారిన కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. తండ్రికి తగ్గ తనెడగా ఆయన అడుగు జాడల్లో నడుస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట వేశారని, అదే క్రమంలో పేద విద్యార్థులకు డాక్టర్ చదువును దగ్గర చేసేందుకు 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి నిర్మాణాలు చేపట్టారని, ఐదు కాలేజీలను పూర్తిఐదు కాలేజీలను పూర్తి చేసి క్లాసులు ప్రారంభించడం జరిగిందన్నారు. నిర్మాణ దశలో ఉన్న మిగిలిన కాలేజీలపై ఇప్పటికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తూ... ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కంకణం కట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలకు మంచి చేసే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దశల వారి పోరాటాలు చేస్తున్నదన్నారు. దశలవారీ పోరాటాల్లో భాగంగా... పోస్టర్ ఆవిష్కరణ చేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28వ వార్డులో నూతన రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధి 28వ వార్డులో నూతన రోడ్ల నిర్మాణానికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో రూ. 10 కోట్ల నిధులతో రోడ్లు డ్రైనేజీలను నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, భీమేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, సరోజ వాసు,అడబాల కుమారస్వామి, బలుసు వాసు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.